తెరిచిన కళ్లు చూస్తున్నట్లుగానే ఉన్నాయి. అచేతనమైన ఆమె సమీపానికి రావాలన్నా కూడా పోలీసులకు భయమే.

పెరట్లోని మృతదేహాన్ని గ్రామస్థుల సహాయంతో బయటికి తెచ్చారు. గడ్‌చిరోలి ఎస్‌పికి ఉత్కంఠగా ఉన్నది. బక్కపల్చటి ఈ అర్భకురాలా పొద్దుటి నుండి తమ పోలీసు యంత్రాంగాన్నంతా ముప్పుతిప్పలు పెట్టింది! తన ఆశ్చర్యం కనిపించకుండా గాంభీర్యత పరదా వేశాడు. ఆమె కంబాట్ సామర్థ్యాన్నీ, సాహసాన్నీ ప్రశంసించకుండా ఉండలేకపోయాడు.

ఎస్‌పి ముందు తన డిపార్టుమెంటు ప్రతిష్టను నిలబెట్టుకోవటం ఒక ఎత్తైతే తన బలగాల మనోస్థైర్యాన్ని పెంచటం, తన సిగ్గు నిలబెట్టుకోవడం మరొక ఎత్తు. ఒంటరి మహిళతో పోరాటం కోసం 600 జవానులు, హెలికాప్టర్లు, ఎంపివిలు, వేల తూటాలు, వందల గ్రెనేడ్లు .. ఫలితం నలుగురు పోలీసుల చావు.. మరో ముగ్గురికి గాయాలు.

'150 నక్సలైట్లతో జరిగిన హోరాహోరీ కాల్పుల్లో కరడుగట్టిన మహిళా కమాండరు మరణించింది. ఈ కాల్పుల్లో నలుగురు జవాన్లు మరణించగా మరో ముగ్గురికి తీవ్రమైన గాయాలయినాయి.' నిస్సిగ్గుగా పేపర్లలో, రేడియోలో ప్రకటించుకున్నాడు.

ఒక వీర వనిత 600 కుక్క కమాండోలను మూడు చెరువుల నీళ్లు తాగించింది.

భారత విప్లవోద్యమ చరిత్రలోనే మొదటిసారి మహిళల సాహసోపేతమైన ఘట్టం లిఖిస్తూ ఒక అగ్నిశిఖ రాలిపోయింది.

తనకు బుద్ధి తెలిసినప్పటి నుండీ తాను ఎదుర్కొన్న, సమాజంలో స్థాపితమయిన భావజాలాన్నంతా తన ఆచరణ ద్వారా తుత్తునియలు చేస్తూ అమరత్వపు శిఖరాలకెదిగి పోయింది. స్త్రీలూ-పురుషులూ అందరికీ ఒక ఆదర్శ గెరిల్లాగా, సాహసిక యోధగా, అనుకరించవలసిన ఆదర్శంగా నిలిచిపోయింది.

మట్టిలో మాణిక్యం పోరు ఆకాశానికెగిరి పోయి జాజ్వల్యమానంగా ప్రకాశిస్తూ భావి తరాలకు వెలుగుబాటలు వేస్తున్నది.

ooo



# వీర యోధ రణిత స్మృతిలో

**- నర్మద**

ఉదయం ఏడుగంటలు కావస్తున్నది. తనతో ఉన్న వారిలో నుండి ఇద్దరిని తీసుకుని ఊళ్లోకి బయలుదేరింది. అది నాలుగు గడపలున్న కుగ్రామం. పేరు మాకడిచువ్వ. గడ్‌చిరోలి జిల్లా చాముర్షి తాలూకాలో ఉన్నది. రాయగఢ్ నుండి వలసవచ్చిన ఉరావ్ ఆదివాసులవి రెండు ఇళ్లు, స్థానికులవి రెండు గడపలు.

వర్షాలు జోరుగా కురుస్తూ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగే కాలం. ఎడ్ల భుజాల మీదికి కాడిని ఎక్కించిన రైతులు పొలానికి పోవటానికి తయారవుతున్నారు. మహిళలు కూడా వంటపని ముగించుకుని అన్నం డొప్పల్లోకి సర్ది దేనికి దానికి విడిగా ఆకు మూత వేసి గంపలో అన్ని డొప్పలనూ పెట్టి పొలంకు పోవటానికి సిద్ధమవుతున్నారు.

రణితను దూరం నుండే గుర్తుపట్టారేమో లాల్ సలాం చేయటం కోసం ఇళ్లల్లో నుండి బయటికి వచ్చి నవ్వుతూ, ఆప్యాయంగా చేతులు కలుపుతున్నారు.

ఆమె పలకరిస్తున్నది అందరినీ. తెల్లని రంగు, చక్కని రూపు రేఖలు, నవ్వు ముఖం బక్కపల్చని శరీరం. మరీ పొట్టిగాని ఎత్తు. అడవి పూవులా స్వచ్ఛంగా పరిమళించే పలకరింపు.. ఆమె రణిత. చాద్‌గాం ఏరియా జనతన సర్కారు అధ్యక్షురాలు. కొత్త ఆర్‌పిసిల నిర్మాణం, ఉన్న వాటిని పటిష్టం చేసుకునే లక్ష్యంతో పొట్టెగాం ఏరియాకు వచ్చింది.

బీజ రూపంలో ప్రాణం పోసుకుంటున్న ప్రజారాజ్యాధికార అంగాలను మట్టుబెట్టాలనే దుష్ట పన్నాగంతో మహారాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రోడ్లు నిర్మిస్తున్నది. ఇక్కడి అలవీ సంపదలను కొల్లగొట్టుకు పోవటానికి మౌలిక సదుపాయాల రూపకల్పనలో భాగంగా రోడ్లను ముమ్మరం చేశారు. సూర్జాగఢ్ కొండల చివరి కొస అది. ఈ ఇనుప గనులను ప్రారంభించటానికి కాచుకుని ఉన్నాయి కార్పొరేట్ రాబందులు. గనుల ప్రభావిత గ్రామాలలో మాకడి చువ్వ కూడా ఉన్నది.

రణిత నడి బజార్లో ఆగింది. పిల్లలూ, యువతులూ చుట్టుముట్టారు. ఒక ముసలి అవ్వ మెటికలు విరుచుకుంటూ వచ్చింది. 'ఎన్నాళ్లకు వచ్చినవ్ బిడ్డా' అంటూ ఆమె గడ్డం పుణికింది.

ఇంతలో కొస ఇంటి రైతు ఉరికి వచ్చాడు. 'ఊళ్లోకి పోలీసులు వస్తున్నారు' అని చెప్పేవరకే వాళ్లు అక్కడికి అందనే అందారు.

పార్టీ నిర్ణయాన్ని ఖాతరు చెయ్యకుండా రోడ్డు పనులు నడిపిస్తున్న టేకేదార్ల వాహనాలను రెండు రోజుల క్రితం తగులబెట్టారు. దళం పోయే దిశను అంచనా వేసిన పోలీసులు ఉదయమే గ్రామాన్ని చుట్టుముట్టారు. దళం గ్రామంలోకి రావటాన్ని ఊరి చివరి నుండి గమనించిన పోలీసులు పారలల్‌గా అడ్వాన్స్ అవుతూ ఒక టీం ముందుగా వచ్చింది. మొదటగా వాళ్లే ఫైరింగ్ ఓపెన్ చేశారు. రణిత టీం తాము వచ్చిన దిక్కు వెనుదిరిగింది. తనతో ఉన్న ఇద్దరు సభ్యులు తిన్నగా అడవి వైపు వేగంగా పరుగుతీశారు. వారిని తరుముకుంటూ కోబ్రాలు అడవి అంచులదాకా పోయినాయి.

వెనుకకు తిరిగిన రణిత వెంటనే మలుపు తిరిగి సందులోంచి జొన్న పెరట్లోకి దూరిపోయి నిశ్శబ్దంగా కవరు తీసుకుని ఉన్నది. రణిత తమ ఇంటి పెరటి వైపు రావటం చూసిన ఇంటి గృహిణి దగ్గరగా వచ్చి, 'పోలీసులు ఎవరూ లేరు, తొందరగా బయటికి వెళ్లిపో దీదీ !' అని చెప్పింది.

శత్రువు ఆనుపానులు ఖచ్చితంగా తెలియకుండా ఊరికే అటు ఇటు ఉరుకులాడ వద్దని గట్టిగానే నిర్ణయించుకున్నది. నడుముల ఎత్తు పెరిగిన జొన్న పెరట్లో కేమోఫ్లేజ్ అయి టెర్రెయిన్‌కు అనుగుణంగా తనను తాను మలచుకున్నది. ముందే ఆఫ్‌కాక్‌లో ఉన్న తన .303 తుపాకీని ఫుల్ లోడ్ చేసింది. ట్రిగ్గర్‌పై వేలుపెట్టి నిశ్శబ్దంగా బ్రీతింగ్ కంట్రోల్ చేస్తూ వేచి చూస్తున్నది.

పిఎల్‌జిఎ సభ్యులను తరిమి వాపసు వచ్చిన కోబ్రాలు ఊళ్లో గుమిగూడాయి గుంపుగా. .. హిందీ, మరాఠీలు కలగాపులగంగా వినిపిస్తున్నాయి. ఒక కోబ్రా విరుచుకుపడింది. నేలపై వెల్లకిలా పడి గుడ్లు తేలేసింది.

'ఏమైంది .... క్యా హువా బే?'

'ఎవరి తుపాకి పేలింది?'

'తూటా గుండెకు పడింది. స్పాట్ డెత్.'

'నీదా... నీదా... ఎవరి తుపాకీ మిస్‌ఫైర్ అయింది ?' కకావికలయింది తోడేళ్ల గుంపు.

చుట్టూ వెదికారు. ప్రమాదం ఏమీ అగుపడలేదు.

తమలో ఎవరిదో తుపాకీ యాక్సిడెంటల్ ఫైర్ అయింది. కోబ్రా కమాండెంట్ తన ఉన్నాయి. ఒకటి లొంగాపోవటం, రెండవది పోరాడుతూ చనిపోవటం. ధైర్యస్థులు పోరాడుతూ చనిపోతారు. పిరికి వాళ్లు లొంగిపోయి రాజకీయంగా చనిపోతారు.

'నా పార్టీ నాకు రాజకీయాలను నేర్పింది. ప్రజలను ప్రేమించటం, ప్రజా శత్రువులను ద్వేషించటం నేర్పింది. లొంగుబాటును ధిక్కరించే ఆత్మాభిమానాన్ని పెంచింది. నా ప్రజలకు నేను పోరాట మార్గం చూపుతా. నేను చనిపోతే నా ప్రజలూ, నా సహచరులూ గుర్తుంచుకుంటారు. నేను వారి హృదయాలలో ఎల్లకాలం జీవించి ఉంటాను.

తన శరీరాన్ని ఎలర్ట్ చేసింది. వాచీ చూసుకున్నది. వర్షాకాలం పొద్దుగుంకటానికి గంటే మిగిలింది. కొంచెం చీకటి పడితే ఎంతటి దిగ్బంధనమయినా తనను అడ్డగించలేదు. తను తప్పించుకు పోగల్గుతుంది.

ఇంతలో తనకు దగ్గరగా గడ్డిని కోస్తున్న శబ్దం వినిపిస్తున్నది. కొంచెం తల పైకెత్తి చూసింది. ఇంటాయన చేతిలో కొడవలి పట్టుకుని జొన్న చేను కోస్తున్నాడు. బయటి నుండి ఎవరో గదమాయిస్తున్నారు మొదలంటా కొయ్యమని. తన లొకేషన్ తెలుసుకోవటానికి శత్రువు జొన్న చేసు కోయిస్తున్నాడని రణితకు అర్థం అయింది.

చేతి సైగతో రైతును పిలిచింది. కోసిన జొన్న తన మీద వెయ్యమని చెప్పబోతుంటే 'బయటికి రా' అంటూ గద్దరింపు వినపడ్డది.

రణిత తన పోచ్‌లో తూటాలను లెక్కపెట్టుకున్నది. పొద్దుటి నుండి 14 తూటాలు ఖర్చయినాయి. 17 మిగిలాయి. ఇదే స్థాయిలో యుద్ధం నడిస్తే ఈ రోజు రాత్రి-రేపు పగలూ కూడా పోరాటం చేయవచ్చు. తూటాలన్నీ పోచ్‌లో సర్దుకున్నది.

చిన్నపాటి గుంతకు అనుగుణంగా తన శరీరాన్ని మలచుకుని చెవులతో చుట్టుపక్కల శబ్దాలను గమనిస్తున్నది. పై నుండి హెలికాప్టరు గిరికీలు కొడుతున్నది. మైన్‌ప్రూఫ్ వాహనాల శబ్దం మధ్యాహ్నం వినవచ్చింది. అదనపు బలగాలు వచ్చి ఉంటాయేమో! ఊళ్లో మనుషుల సందడి బాగానే వినిపిస్తున్నది. కుక్కలు విరామం లేకుండా మొరుగుతూనే ఉన్నాయి.

కింది నుండి దగ్గరకు పోయి కాల్పులు జరిపే ధైర్యం లేని పోలీసు దగ్గరలో ఉన్న ఇప్ప చెట్టు ఎక్కటాన్ని రణిత గమనించలేదు.

రైతును జొన్న కోయటానికి పురమాయించి చెట్టు ఎక్కి పెరటిని గమనిస్తున్న పోలీసు రణిత లొకేషన్‌ను గమనిస్తున్నాడు, లొకేషన్ అర్థం అయిన తర్వాత గుళ్ల వర్షం కురిపించాడు. ఈ సారి తూటాలు ఆమె శరీరంలోకి దిగబడినాయి. చేతిలో తుపాకి పట్టుకునే ఉన్నది.

టిప్పాగఢ్‌లో ఉండగా దళం ఒకరోజు బందూర్ వైపు పోతూ ప్రయాణం మధ్యలో విశ్రాంతి కోసం ఆగి మూత్రాలకూ, దొడ్డికీ పోయేవాళ్లు పోయారు. బీడీలు కాల్చే వాళ్లు ముట్టించారు. పొగ తినే వాళ్లు పొగను అరచేతిలో వేసి నలుపుతున్నారు.

వెనక నుండి తాము వచ్చిన తోవే పట్టుకుని వచ్చారు పోలీసులు. అప్పటికి దళలకు ఫైరింగ్‌ల అనుభవం తక్కువే. ఎటుపోయిన వాళ్లు అటే చెల్లాచెదురయ్యారు. రణితకు ప్రత్యక్షంగా ఫైరింగులో పాల్గొన్న అనుభవం లేదు. తను ఇంటి వద్ద ఉండగా ఊరి పక్కన ఒకసారి దళం వాళ్లకి ఫైరింగ్ జరిగినప్పుడు ఫైరింగ్‌ల శబ్దాలు విన్నది. ఈ రోజు అనుకోకుండా జరిగిందేమో మొదట సర్‌ప్రైజ్‌కు గురి అయింది. ఎటు పోవాలో తోచక కొద్దిసేపు అలానే నిలబడిపోయింది. పోలీసులు దగ్గరకు వచ్చేశారు. ఒక పోలీసు పట్టుకోవటానికన్నట్లుగా మీదికి ఉరికివస్తుండు. తను ఉరికినా ముందు అంతా మైదానం, ఒక పెద్దబండ కనిపించింది. దాన్ని చాటు చేసుకుని తుపాకిని లోడ్ చేసి ఉరికొస్తున్న వాని మీదికి ఫైర్ చేసింది. వాడు అటే ఆగి పోయాడు. దొరికిన వెసులుబాటుతో తను క్షేమంగా రిట్రీట్ అయింది. ఆ మరుసటి సంవత్సరం నుండి టిసిఒసిలు చేపట్టడం తామే పోలీసులను వెంబడించటం మొదలయినంక ఇలాంటి ఘటనలు ఏదురుకాలేదు. 2009 నవంబరులో ఛత్తీస్‌గఢ్ విధానసభ ఎన్నికల సందర్భంగా సరిహద్దు ప్రాంతంలో పిఎల్‌జిఎ బలగాలు ఎంగేజ్ అయినాయి. తాము ఉన్న చోటు నుండి రెండుగంటల దూరంలో శత్రువు ఆచూకీ తెలిసింది. చాలా వేగంగా పోతేగాని దొరకరు. సుమారు 8 కిలోమీటర్ల దూరం. రోల్‌కాల్ చేశారు. వేగంగా పోగలిగే బ్యాచ్‌ను ఎంపిక చేశారు. ఆ ఎంపికలో మహిళా కామ్రేడ్స్ పేరు రాలేదు. శారీరకంగా బలహీనంగా ఉండే ముగ్గురు మహిళా కామ్రేడ్స్ పోవటానికి సిద్ధపడి ముందుకు వచ్చారు. ఆ ముగ్గురిలో కా. రణిత ఒకరు. పంతానికి పరుగులు తీస్తున్నారు. ఒంట్లో శక్తినంతా కూడగట్టుకుని లక్ష్యం చేరారు. తాము పాల్గొన్న ఆ ఘటనలో ఇద్దరు పోలీసులు చావటం, మరో ఇద్దరు గాయపడటం వారి ఆత్మ విశ్వాసాన్ని పెంచింది.

ooo

రణితకి తెలివి పడింది. ఏవో అరుపులు వినిపిస్తున్నాయి. లొంగి పొమ్మని అసహనంగా పిచ్చిగా అరుస్తున్నాడు. ఆ అరుపుల్లో తన అశక్తతనూ, మేకపోతు గాంభీర్యాన్నీ కప్పి పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడు.

వాడి వెర్రిని చూసి రణితకు నవ్వొచ్చింది. తన ముందు రెండు మార్గాలు స్పష్టంగానే



వైర్‌లెస్‌తో గడ్‌చిరోలి హెడ్‌క్వార్టర్స్‌కి సందేశం పంపాడు. శవాన్ని తీసుకపోవటానికి హెలికాప్టర్ వస్తుంది. శవాన్ని మైదానం వైపు తరలిస్తే పికప్ తేలికవుతుంది.

చెల్లా చెదురైన కోబ్రాలన్నీ ఒక దగ్గర గుమిగూడి శవాన్ని మోసే ప్రయత్నాల్లో మునిగాయి.

ooo

ఢాం ! ఢాం !

ఈ సారి రెండు తూటాలు పేలాయి వరుసగా...

ఒకని తొడలోంచి చీరుకు పోయింది. నేలమీద కుప్పకూలి తేనెటీగలు కుట్టిన గొడ్డులా వెర్రిగా అరుస్తున్నాడు.

మరొకడు నిశ్చేతనంగా భూమికి కరుచుకుపోయాడు.

ఈ సారి పేలుళ్ల దిశ స్పష్టంగానే తెలిసింది.

జొన్న పెరట్లో ఎవరో ఉన్నారు. శత్రువుకి స్పష్టం అయింది.

గుంపులో కలకలం మొదలయింది. గుంపు మల్లగుల్లాలు పడుతున్నది.

రెండు శవాలూ, గాయపడిన కోబ్రా తరలిపోయాయి హెలికాప్టర్‌లో.

రోడ్డున పోయే శవాలను అభద్రత... భూసారంగాల ఫోబియాకు గాలిలో ప్రయాణం భద్రతనిచ్చింది.

మొబైల్, వాకీటాకీలు బిజీగా అత్యవసర ఆదేశాలను జారీ చేస్తున్నాయి. గడ్‌చిరోలి పోలీసు సూపరింటెండెంట్ ఆఫీసు అంతా కోలాహలంగా ఉన్నది. పెద్ద విపత్తు ఏదో మీద పడ్డట్లుగా ఆందోళనగా తిరుగాడుతున్నాయి క్రాక్-60 కమాండోలు.

ఆగమేఘాల మీద బలగాలు చేరుకుంటున్నాయి మాకడి చువ్వకు.

మైన్ ప్రూఫ్ వాహనాలైతేనే కొంత భద్రత. మాకడి చువ్వ చుట్టుపక్కల అయిదారు గ్రామాలలో బలగాలు మోహరించబడినాయి.

మొత్తం పరిసరాలన్నీ ఉద్రిక్తంగా మారాయి. తుఫాను ముందటి ప్రశాంతత. చీమ చిటుక్కుమన్నా ఉలిక్కిపడుతున్నాయి కోరలు తీరిన కోబ్రాలు.

ooo

బుల్లెట్ ప్రూఫ్ జాకెట్... హెల్మెట్... అసాల్ట్ పెజిషన్‌లో కలష్నికోవ్‌తో 'నక్సలైట్లు

ఎట్లుంటరో చూస్తా అంటూ బోరవిరుచుకుని జొన్న పెరటివైపు అడుగులు వేస్తున్న కోబ్రా పెరటి దగ్గరికి చేరీ చేరకముందే 'ఢాం' అని తుపాకి పేలటం, బుల్లెట్ ప్రూఫ్ కోబ్రా ఎగిరి బొక్క బోర్లా పడటమూ ఒకేసారి జరిగి పోయాయి.

పరిసరాలన్నీ ఉద్విగ్నంగా మారాయి.

కోబ్రా, సి-60 ల ముఖాలు కందగడ్డలైనాయి.

పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. లోపల గుండెలు పీచు పీచుమంటున్నాయి. తర్వాత వంతు ఎవరికి వస్తుందో.. అధికారుల ఆదేశాలు పాటించాల్సిందే కదా!

జొన్న పెరట్లో... పద్మ వ్యూహంలో చిక్కుకున్న రణిత. ఒంటరిగా.. నిబ్బరంగా, నిశ్చలంగా. చివరి ఊపిరి వరకూ పోరాడాలి. ప్రాణాలతో శత్రువుకు దొరకకూడదు. తన తుపాకీని ధృఢంగా పట్టుకున్నది.

పెరటి చుట్టూ వినవస్తున్న బూట్ల శబ్దాలను నిశితంగా గమనిస్తున్నది. ఆచి తూచి ట్రిగ్గర్‌ను నొక్కుతున్నది.

తన వాచీని చూసుకున్నది. యుద్ధం బొదలయ్యి నాలుగు గంటలకు పైగానే కావస్తున్నది.

కోబ్రాలు బుస్సు బుస్సుమంటున్నాయి.

'తుపాకి వదిలేసి రెండు చేతులూ పైకి ఎత్తి బయటకు వచ్చేయి... నిన్ను మేం ఏమీ చేయం.'

'ప్రభుత్వం వైపు డబ్బులు దొరుకుతాయి. మంచిగా బతకొచ్చు.'

పెరట్లో ఉన్నది మహిళ అని అర్థం అయినంక పితృస్వామ్యం బుసలుకొట్టింది.

ఈ సారి పేరు పెట్టి మొత్తుకుంటున్నాడు, 'రణితా! ధైర్యం ఉంటే ముందుకు రావే! దొంగచాటుగా ఏం లడాయి చేస్తవే?' ఛాలెంజి చేస్తున్నాడు పోలీసు భాషలో.

ఇవన్నీ కిల్లింగ్ జోన్‌కు దూరం నుండే... దగ్గరికి పోవటానికి ఎవనికీ గుండె ధైర్యం సరిపోవటం లేదు.

ఎకె లాంఛర్లతో గ్రెనేడ్లు వేయటం మొదలు పెట్టారు. ఒకటి..రెండు..ఇరవై.. ముప్పై లెక్కలేదు. పచ్చగా ఏపుగా పెరుగుతున్న మొక్కజొన్న మొత్తం ధ్వంసం అయిపోయింది.

ఇన్ని బాంబులు పడినంక చచ్చిపోయి ఉంటదనే ధైర్యంతో పెరటి వైపు నుండి



నిర్వహిస్తూనే ఏ మాత్రం సమయం దొరికినా పలక బలపం బట్టి అక్షరాలు దిద్దేది. పట్టు పట్టి చదువు నేర్చుకున్నది. దీంతో పాటు పార్టీ నడిపే మొబైల్ ఎకడమిక్ స్కూల్, మొబైల్ పొలిటికల్ స్కూల్ విద్యార్థినిగా దొరికిన అవకాశాన్ని ఉపయోగించుకుని విప్లవ రాజకీయాలను నేర్చుకున్నది. తను నేర్చిన వర్గపోరు అనుభవాలను ప్రజలకు అందించటానికి తపన పడింది.

తను నేర్చిన చదువుతో పాటలు రాసింది. లేఖల రూపంలో సహచరులతో అనుభవాలనటు పంచుకున్నది. తన ప్రాంతంలో పోరాట అనుభవాలను పంచుకున్నది. రిపోర్టుల రూపంలో పత్రికలకూ, పై నాయకత్వానికి అందించింది. జనతన సర్కారు సమావేశాలకు ఎజండాలను రూపొందించింది. పనిని మదింపు చేసి సమీక్షలుగా రాసింది. వంద రూపాయల నోటును అబ్బురంగా ముడిచి కొంగుకు కట్టుకునే రణిత లక్షల అంకెలను పొల్లు పోకుండా రాసింది. ఖర్చుల్లో తన పొదుపరితనం చూసి పిసినారి అని ఏడ్పించేవారు. పార్టీ నిధులను ఎంతో బాధ్యతాయుతంగా కాపాడింది.

ఏడాది పాటు ఏటపల్లి దళ పభ్యురాలిగా పనిచేసిన తర్వాత టిప్రాగఢ్‌కు మారింది. అక్కడ తనకు మహిళా సంఘాల నిర్మాణ బాధ్యతను అప్పగించారు. కరువు వ్యతిరేక, నిర్బంధ వ్యతిరేక, సారా వ్యతిరేక పోరాటాలలో మహిళలను కదిలించింది. ఆమె నిర్మాణ దక్షతను, పట్టుదలనూ గుర్తించిన పార్టీ 2003 లో చాద్‌గాం దళ బాద్యురాలిగా నిర్ణయించింది. పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టడానికి శాయశక్తులా కృషి చేసింది.

'నా వల్ల కాదు, నేను చేయలేను' అనే మాట ఎన్నడూ తన నోటి నుండి రాలేదు. ఆమె నీటిలో చేప అయింది. ఏరియాలో ప్రతి గ్రామం, ప్రతి తలుపూ ఆమె కోసం తెరుచుకుంది. అన్ని తరాలనూ ఆకట్టుకున్నది. పిల్లలకూ, యువతకూ ఆమె ఒక అయస్కాంత కేంద్రం అయింది. వారి ఆటలో ఆట, పాటలో పాట, మాటలో మాట అయి ఆ స్నేహంలో విప్లవ రాజకీయాలను రంగరించింది. దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘటన్, క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంఘం, చేతనా నాట్య మంచ్, మిలీషియాలలో సంఘటితం చేసింది. ప్రజా సైన్యంలోకి వారిని భర్తీ చేసింది. పార్టీ ఆ ఏరియాలో నిలదొక్కుకుని బలపడటానికి అలసట ఎరుగక శ్రమించింది. నీళ్లు తెచ్చిన ఇద్దరు మహిళతోనైనా విసుగు లేకుండా పొద్దంతా మాట్లాడి వారిని సంఘంలో ఉండటానికి ఒప్పించింది.

ooo

ంంం

గ్రామంలో తెగపెద్దల అధికారమే నడిచేది. అప్పటికి సంఘాలు ఇంకా బలపడలేదు. గ్రామ విషయాలు ఏమి ఉన్నా అవి ఊరికే పరిమితం కావాలి గాని పార్టీకి తెలియనీయకూడదనే నిబంధన ఖచ్చితంగానే అమలయ్యేది. చిన్న పిల్లలు, వయసుకొచ్చిన యువతీ యువకులు దళం వద్దకు పోవద్దనే ఖచ్చితమైన నిబంధన ఉండేది. గ్రామంలో మూఢ నమ్మకాలు కూడా ఎక్కువే. మంత్రాల విషయంలో ఎవరూ నోరు మెదపరు. కట్టుబాటును కాదంటే ఏ కీడు వస్తుందో. రనిత విప్లవ ఉత్సాహానికి ఏ కట్టడులూ ఆనకట్ట వేయలేకపోయాయి.

ఊరి భండారాన్ని దళం ముందు కుండ బద్దలు కొట్టింది. ఇంటి పోరు గెలిచింది. రచ్చ గెలవటం కోసం నడుం బిగించింది.

పక్కూరిలో మహిళా సంఘం వాళ్లు అన్నీ తామే అయి నడిపించుకుంటున్నారు. తమ ఊరి సంఘం వెనకపడిపోయిందని తపన పడేది. తన తోటి యువతులను వెంటేసుకుని పక్కూరు కోయందూడ్‌కు పోయి వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నది. ఔపోసన బట్టింది. ఏడాది తిరిగేసరికల్లా తన గ్రామంలో యువతులను ఒక తాటిపైకి తెచ్చింది. గ్రామాలలో సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా నిలబడి మాట్లాడింది. ఎవరితోనూ దురుసుగా వ్యవహరించలేదు. నమ్రతగా వ్యవహరించింది. రాజకీయాల వాడిని పెంచుకున్నది. వారి విశ్వాసాన్ని చూరగొన్నది. నాయకురాలిగా గుర్తింపు పొందింది. ఏడాది తిరిగేసరికి అంటే **1987** నాటికి రేంజి కమిటి నాయకురాలిగా ఎదిగి మహిళలను క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంఘంలో కూడగట్టింది. పాటావి జేవెల్లి మహిళా సంఘాన్ని ఆ ప్రాంతంలో నాయకురాలిగా నిలబెట్టింది.

ంంం

తన పెదనాయన కడుకు రుషి సంఘంలో పనిచేస్తూ దళంలో చేరాడు. తను గ్రామానికి వచ్చినప్పుడు దళం గురించి అడిగి తెలుసుకున్నది. తను నడవగలుగుతాను, పోలీసులు ఎదురైతే ప్రతిఘటించ గలుగుతాను, బరువులు మొయ్యగలుగుతాను - అంచనాకు వచ్చింది. **1999** ఫిబ్రవరిలో పూర్తికాలం పనిచేయటానికి నిర్ణయించుకుని ఏటపల్లి దళ సభ్యురాలిగా మారింది.

చదువు నేర్చుకోవాలని చిన్నప్పటి నుండీ కోరిక బలంగానే ఉండేది. దళ సభ్యురాలిగా సెంట్రీలు చేయటం, గ్రామానికి పోయ రావటం, చాయ్ చెయ్యటం మొదలైన డ్యూటిలు



వచ్చారు.

ఢాం... ఢాం... ఢాం...

తుపాకి గురి తప్పటం లేదు. ఒకని చేతినీ. మరొకని తుంటినీ చీరుకు పోయాయి తూటాలు.

పరిసరాలన్నీ నిశ్శబ్దంగా మారిపోయాయి.

ంంం

ఒంటి ఊపిరి ప్రాణం. పొద్దుట్నుండి పొట్టలో ఖాళీ. పోలీసులు రాకుంటే గ్రామంలో ఇంత అంబలి అడిగి తాగి ఉండేది. తన నీళ్ల క్యాను డేరాలోనే వదిలి వచ్చింది. తనతో వచ్చిన ఇద్దరు కామ్రేడ్స్ సురక్షితంగానే తప్పుకున్నారో! తన దళం వాళ్లు క్షేమంగానే ఉండి ఉంటారు.

ఒంట్లో శక్తి లేనట్లుగా, నిస్సత్తువగా అనిపిస్తున్నది.

గ్రెనేడ్ల శబ్దాలు, విస్ఫోటనాలతో చెవులు గళ్లు పడినట్లయినాయి.

ంంం

అర్ధచేతనావస్థలోనే ఉదయం పోలీసులు తటస్థపడిన దృశ్యం రీలులా తిరిగింది.

రణితకు అర్థం అయింది. పోలీసులు తనను గమనించలేదని. తన ముందు గుంపును చూసి కాసేపు అక్కడే మెదలకుండా ఉండి ఉంటే పోలీసులు వెళ్లిపోతారు. తను సురక్షితంగా తప్పించుకోవచ్చు.

తను ఒక్క తూటా ఫైర్ చేసినా తప్పించుకోవటం కష్టమే. ఆత్మ త్యాగానికి సిద్ధమయితేనే తూటా పేల్చాలి. కాసేపు ఘర్షణ పడింది.

ప్రజల కోసం ప్రాణం ఇవ్వటానికి వచ్చింది. ఈ క్షణంలో తను ప్రాణం కాపాడుకోవటం గురించి ఆలోచిస్తున్నదేంటి? నేను నా వారసులకు పిరికితనం అందించాల్నా? ధైర్య సాహసాలను అందించాల్నా? ఛీ... పిరికితనం అంటుజాడ్యం లాంటిది. అది పోరాటాన్ని నీరుగారుస్తుంది.

చేతికి తగిలిన అవకాశాన్ని వదులుకోగూడదు. తను పార్టీలోకి వచ్చిన మరుసటి సంవత్సరం నుండి ప్రతి వేసవి కాలం మండుటెండల్లో కాలికి బలపం కట్టుకుని తిరిగేవాళ ... . ఇవాళ కాలికి తగిలిన తీగను విడిచిపెట్టడం ఎలా? తను చనిపోయినా మంచిదే కానీ

పోలీసు ముష్కరులపై కసి తీర్చుకోవటానికి దొరికిన అవకాశాన్ని విడవకూడదని నిర్ణయించుకుంది.

ం౦ం

కొంచెం తెలివిలోని వచ్చింది. తన చుట్టూ పరిసరాలను గమనించింది. దరిదాపుల్లో పోలీసుల అలికిడి లేదు. మళ్లీ మగతలోకి జారిపోయింది.

తన కలకత్తా ప్రయాణం గుర్తొచ్చింది. అప్పుడే చచ్చిపోయేది. ఎట్లనో బతికింది. సంవత్సరం గుర్తుకురావటం లేదు. **1998** వేసవి కాలం. సరిగ్గా ఆకులు కోసే కాలం. నక్సల్బరీ **30** సంవత్సరాల వేడుకల కోసం కలకత్తా షహీద్ మీనార్ కు పోయింది. అక్కడే తను మొదటిసారి గద్దర్‌ను చూసింది. ఆ వేడుకలు ముగించుకుని ఇంటికి తిరిగి రాంగ హౌవడా స్టేషనులో దుర్గ్ అనుకుని గుజరాత్‌కు పోయే రైలుబండి ఎక్కేశారు. బండి కదిలే సమయానికి ఎవరో చెప్పారు. ఆదరాబాదరాగా దూకేశారు. ఒక కాలు ప్లాటు ఫాం మీద పెట్టింది, ఒక కాలు రైలు మట్టుపైననే ఉన్నది. దర్వాజ కడ్డీ గట్టిగా పట్టుకున్నది. బర బర ఈడ్చుకు పోతున్నది. కాళ్లూ చేతులూ కొట్టుకుపోయాయి. రైల్వే పోలీసులు కాపాడారు. ట్రాక్ మీదికి జారి ఉంటే అదే రైలు కింద నుజ్జు నుజ్జు అయిపోయి ఉండేది. ఈ పాటికి ఊరూ పేరూ అన్నీ మాసిపోయేవి.

ఇంటికొచ్చినంక కూడా కొద్ది రోజులు ఏ పనీ చేయలేకపోయింది.

'ఆకుల కాలం బిడ్డా, ఆరుగాలం ఎదురుచూసే పంట. నాలుగు పైసలు కళ్లకు అవుపడేది ఇప్పుడే. పోవద్దు బిడ్డా అని ఎంత చెప్పినా వినకుండా పోతివి. చేతికొచ్చిన పంటను చేజేతులా విడిచిపెడితివి. ఇప్పుడేమో కాళ్లు చేతులు ఇరగ్గొట్టుకుని వచ్చినవ్. డాక్టరుకాడికి పోయి సూది ఏపించుకుంటానికి పైసలెవలిత్తరే? గా మీటింగులు నీ కడుపు నింపుతాయే.' తల్లి నిష్ఠూరాలను తలవంచుకుని వింటున్నది. రాంకో.

జీవితంలో రైలుబండిని చూడటం అదే మొదటిసారి... చివరిసారి కూడా..

ం౦ం

అమ్మ నాన్నలకు అయిగురు సంతానంలో నాల్గవది రణిత. తన తర్వాత మరొక ఆడపిల్ల పుట్టింది. పేద కుటుంబం. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. పాటావి వంశీకుల గ్రామం అయినా తమ హిచామి కుటుంబాలు కూడా సరికి సరిగానే ఉన్నాయి. అన్ని ఆదివాసీ గ్రామాల్లాగానే ఆ గ్రామం కూడా తెగపెద్దల అదుపాజ్ఞలలో నడిచేది.



దళం గ్రామానికి వచ్చేనాటికి రాంకో పదేళ్ల పిల్ల. పాటలంటే చెవికోసుకునేది. దళం కబురు అందిందంటే తూరీగలా తుర్రుమని ఉరికి వచ్చేది. గొడ్లు కాయటానికి పోయినప్పుడు ఈల పాటతో తను విన్న పాటలను పునశ్చరణ చేసుకునేది. ఇంటి పనుల్లో చురుగ్గా ఉండేది. కష్టపోతు. నాగలి దున్నేది. కట్టెలు నరికేది. గట్లు పోసేది. బోరింగు నుండి కావడి వేసుకుని మోసేది. ఆడపిల్లలూ, మహిళలూ బిందెలు నెత్తిన పెట్టుకుని మోయటం సమాజంలో సాధారణ ఆచరణ. దానికి భిన్నంగా పురుషుల్లా కావడి భుజాన వేసుకుని నీళ్లు మోసేది. కత్తితో వెదురు బద్దలను చీల్చి గంపలల్లేది.

'పురుషులే చేయగల్గుతారా? ఆడపిల్లపు ఎందుకు చేయలేరు' అంటూ అన్ని పనుల్లో పోటీపడేది.

ఎంత వెనుకబడిన సమాజమేనా ఆదివాసీ సమాజంలో కూడా ఆడపనులకూ, మగ పనులకూ స్పష్టమైన విభజన రేఖలు గీచి ఉన్నాయి.

గొడ్డలి, కత్తి, ఉండేలు, విల్లు-బాణం, బర్మారు తుపాకీలు పురుషుల గుర్తింపు చిహ్నాలైతే గంప, చీపురు, రోకలి, మూట, గడ్డపార ఇవి మహిళల చిహ్నాలు.

రణిత ఇంటి పోరు ఇక్కడి నుండే మొదలయింది. ఆడపిల్లగా తన నుండి ఆశించే సామాజిక ఆచరణపై ఆమె మొదటి తిరుగుబాటు మొదలయింది. అది ఆమెలో ఎంత బలంగా నాటుకుపోయిందంటే దళంలే చేరి గెరిల్లాగా మారిన తర్వాత తలకి టోపీ, కుడి భుజానికి తుపాకీ, ఎడమ భుజంపై గొడ్డలి వేసుకుని తిరుగాడుతుండేది. ఆ కాలంలో ఆమెతో పరిచయమయిన సహచర కామ్రేడ్స్ మనోఫలకాలపై హత్తుకుపోయిన రణిత రూపం అది.

ం౦ం

వయసుతో పాటు పెరిగిన మానసిక పరిణతి ఆమెను క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంఘంలో సభ్యురాలిని చేసింది. సంఘం కార్యకలాపాలలో ఆమె క్రియాశీలతను చూసి ఇంటా బయటా వత్తిడి మొదలయింది. పిల్ల పెళ్లి చెయ్యమని ఇంటి వాళ్ల మీద ఊరి పెద్దల వత్తిడి పెరిగింది. పెళ్లి ప్రస్తావనను దృఢంగా తిరస్కరించింది.

'ముసల్ది అయినంక దాన్నెవరు పెళ్లి చేసుకుంటారు' అని ఎద్దేవా చేశారు. వాటన్నిటినీ తట్టుకుని తను ధైర్యంగా నిలబడింది. తన తోటి యువతులను నిలబెట్టింది. తనతో కలిసి పనిచేసిన యువతులు తమ వ్యక్తిత్వం పెరిగే వరకూ పెళ్లిళ్లు చేసుకోకుండా నిలబడ్డారు.